**Singers:** Ghantasala **Music Director:** KV. Mahadevan

---

లేని బాట వెతుకుతున్న పేద వానికి .... రాని పాట పాడుకున్న పిచ్చివానికి .....

బ్రతుకు పూలబాట కాదు అది పరవశించి పాడుకునే పాటకాదు ||2|| బ్రతుకు పూలబాటకాదు

దోబూచులాడుతుంది విధి మనతో.. దొంగాటలాడుతుంది మనసులతో.. ||2||

కనిపించే నవ్వులన్ని నవ్వులు కావు అవి బ్రతుకు తెరువు కోసం పెదవులాడు కల్లలు

బ్రతుకు పూలబాటకాదు అది పరవశించి పాడుకునే పాటకాదు బ్రతుకు పూలబాటకాదు

మాటలలో చిక్కుబడి మనసు నలిగిపోతుంది మనసులేని మాటలనే మనం నమ్ముతున్నది

పలుకలేని ప్రతి గుండె బాధతో నిండినది ఒలికే ప్రతి కన్నీటి చుక్క వెచ్చగా ఉంటుంది

బ్రతుకు పూలబాటకాదు అది పరవశించి పాడుకునే పాటకాదు బ్రతుకు పూలబాటకాదు

చీకటిలో వెలుగును చూడ నేర్చుకో.. చమటలో స్వర్గాన్ని సృష్టి చేసుకో.. ||2||

విధి వ్రాసిన వ్రాతలకు విరుగుడొక్కటే పదిమందితోటి పంచుకునే రోజు వచ్చుటే.. ఆ రోజు వచ్చులే

బ్రతుకు పూలబాట కాదు అది పరవశించి పాడుకునే పాటకాదు బ్రతుకు పూలబాటకాదు

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy